RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 38 ఆదివారం 14 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# హైదరాబాద్ చుట్టూ 3 భారీ రైల్వే టెర్మినళ్లు

- ఈ ప్రాంతాల్లోనే.. గేమ్ ఛేంజర్..!!
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఈ మూడు భారీ టెర్మినల్స్ నిర్మాణానికి రైల్వే శాఖ ముందుకొచ్చింది
- హైదరాబాద్ చుట్టూ కొత్తగా మూడు భారీ రైల్వే టెర్మినళ్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందించింది
- ఎక్కడ నిర్మించాలనే ప్రతిపాదనలను హైదరాబాదీలకు రైల్వే శాఖ సీఎం రేవంత్ తో పంచుకుంది
- జీహెచ్ఎంసీ పరిధిలో 2025లో 1.13 కోట్లుగా ఉన్న జనాభా, 2031లో 1.84 కోట్లకు, 2047లో 3.30 కోట్లకు పెరుగుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది



హైదరాబాదీలకు రైల్వే శాఖ సూపర్ వార్త చెప్పింది. హైదరాబాద్ చుట్టూ కొత్తగా మూడు భారీ రైల్వే టెర్మినళ్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందించింది. వీటిని ఎక్కడ నిర్మించాలనే ప్రతిపాదనలను సీఎం రేవంత్ తో పంచుకుంది. ప్రస్తుతం సికింద్రాబాద్ స్టేషన్ లో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. ఇక్కడకు హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి స్టేషన్లకు చేరుకు నేందుకు గంట, గంటన్నర సమయం పడుతోంది. దీంతో.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఈ మూడు భారీ టెర్మినల్స్ - మిగతా 2 లో

# కొడంగల్‌కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం



- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు
- సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం
- తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య
- యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన

సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి - మిగతా 2 లో


# నష్టాలు వస్తున్నాయి మెట్రో రైలు నడపలేం

2 లో

- ఎల్ అండ్ టీ లేఖ
- భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ
- తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ
- నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన
- కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు

# మణిపుర్ ప్రజలకు నేనున్నా, మీ వెంట భారత ప్రభుత్వం ఉంది

- శాంతితో అభివృద్ధి సాధ్యం
- మణిపుర్‌లో ప్రధాని మోదీ పర్యటన
- రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభం
- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన
- మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు
- శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు
- రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం




మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మణిపుర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపుర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు."మణిపుర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది".రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 014 నుంచి మణిపుర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను - మిగతా 2 లో

# ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం





2 లో

- దేశ రాజధాని ఢిల్లీలో H3N 2 వైరస్ కేసులు
- పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి
- ఇది ఇన్ ఫ్లుయెంజా-ఏ రకానికి చెందిన వైరస్
- జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు
- మాస్కులు, చేతుల శుభ్రతే నివారణ మార్గాలని నిపుణుల సూచన
- వృద్ధులు, చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

# విరిగిన ఎముకలను అతికించేందుకు ఫెవిక్విక్ లాంటి గమ్

- చైనా పరిశోధకుల అద్భుత సృష్టి
- విరిగిన ఎముకలను అతికించే 'బోన్ గ్లూ' ఆవిష్కరణ
- చైనాలోని షెజాంగ్ ప్రావిన్స్ పరిశోధకుల ఘనత
- కేవలం మూడు నిమిషాల్లోనే ఎముకలు అతుక్కునేలా రూపకల్పన
- సముద్రపు ఆల్చిప్పల జిగురు గుణం నుంచి ప్రేరణ
- సూది ద్వారా ఇంజెక్ట్ చేసే సౌలభ్యం, ఆపరేషన్ సమయం ఆదా
- రక్తం ఉన్నచోట కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని వెల్లడి



వైద్య రంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. విరిగిన ఎముకలను అతికించాలంటే గంటల తరబడి సాగే శస్త్రచికిత్సలు, స్టీల్ ప్లేట్లు, స్క్రూలు అవసరం లేకుండా.. కేవలం మూడు నిమిషాల్లోనే సరిచేసే ఒక ప్రత్యేకమైన 'బోన్ గ్లూ'ను చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఆర్థోపెడిక్స్ విభాగంలో ఇదొక విప్లవాత్మక మార్పుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.తూర్పు చైనాలోని షెజాంగ్ ప్రావిన్స్‌కు చెందిన పరిశోధకులు 'బోన్ 02' పేరుతో ఈ సరికొత్త జిగురును తయారుచేశారు. సముద్రంలోని ఆల్చిప్పలు నీటి అడుగున దేనికైనా బలంగా అతుక్కుపోయే గుణం నుంచి ప్రేరణ పొంది దీన్ని రూపొందించడం విశేషం. ఈ పరిశోధన బృందానికి నాయకత్వం వహించిన - మిగతా 2 లో

# అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోంది

- పార్టీ కేడర్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక సమావేశం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు
- అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు
- ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు
- కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ. ఆ పార్టీ నాయకులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు పవన్ కళ్యాణ్
- రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపైనా జనసేన పార్టీ కేడర్‌కు డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పవన్ కళ్యాణ్.ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని వివరించారు. వారి ఉచ్చులో పడి ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయొద్దని పార్టీ శ్రేణులకు - మిగతా 2 లో

# అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్




- అంగన్‌వాడీల్లో 4,687 సహాయకుల పోస్టుల భర్తీకి ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్
- ఇటీవల మెయిన్ కేంద్రాలుగా మారిన మినీ అంగన్‌వాడీలలో ఈ నియామకాలు
- పదో తరగతి పాసైన 4,687 మంది మినీ కార్యకర్తలకు పదోన్నతులు
- పదోన్నతి పొందిన వారికి నెలకు రూ.11,500 గౌరవ వేతనం
- నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- త్వరలోనే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

ఏపీలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పూర్తిస్థాయి (మెయిన్) అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అయిన 4,687 కేంద్రాల్లో సహాయకుల (హెల్పర్ల) పోస్టుల భర్తీకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు నియామక ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలోని 4,687 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా ప్రభుత్వం ఇటీవల మార్చిన విషయం తెలిసిందే. - మిగతా 2 లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం ఇంకో ఆవర్తనం



2 లో

- ఏపీలో భారీ వర్షాలకు ఛాన్స్
- మరో విడత రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి
- ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ జిల్లాల వరకు అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షపాతం నమోదు కావొచ్చు
- అల్పపీడనం.. బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంపై విస్తరించి ఉంది
- విపత్తు నిర్వహణ సంస్థ
- మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్

# సంపాదకీయం

## నాటి సంస్కరణలను సమీక్షించాల్సిన తరుణం




ఆర్థిక వ్యవస్థలో సంభవిస్తున్న పరిణామాలు పేద మధ్య తరగతి ప్రజల వాస్తవ ఆర్థిక స్థితిని మరింత దిగజార్చుతున్నాయి. 1974లో డబుల్ డిజిట్ (28శాతం)లో ఉన్న ధరల పెరుగుదల సూచిక (ద్రవ్యోల్బణం) క్రమంగా తగ్గుతూ 2002లో 4.30శాతంగా నమోదయింది. రెండు సంవత్సరాల నుంచి మరీ తగ్గుతూ గత మే నెలలో 2.59శాతం మాత్రమే నమోదు అయిందని రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానకర్తలు హర్షిస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి వచ్చింది వాస్తవమే కానీ అది ఆర్థిక వ్యవస్థ స్తబ్ధతకు నిదర్శనమని ప్రభుత్వ ఆర్థికవేత్తలు గుర్తుచేయడం లేదు.ధరలు నియంత్రణలో ఉండడం వినియోగదారుల పక్షాన ఆహ్వానించదగిన అంశమే అయినప్పటికీ ద్రవ్యోల్బణ ప్రభావం నగర ప్రజలకు, గ్రామీణ ప్రజలకు ఒకే తీరుగా ఉండదు. ఆహార ధాన్యాల ధరల సూచికలు పారిశ్రామిక ఇతర వినియోగ వస్తువుల ధరలు సూచికలు రంగాల వారీగా వేరువేరుగా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ సాధారణ వినియోగదారుల ధరల సూచికను మాత్రమే పరిగణిస్తున్నది. కొద్ది సంవత్సరాల నుంచి దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిరేటుతో పాటు మొత్తం ఉత్పత్తి పెరుగుతూ వస్తున్నది. 1950లో కేవలం 50 మిలియన్ టన్నుల ఆహార ఉత్పత్తి జరగగా అది ప్రస్తుత సంవత్సరం 330 మిలియన్ టన్నులకు చేరింది. ఇది దేశ చరిత్రలోనే అత్యధిక ఉత్పత్తి. వ్యవసాయ ఉత్పత్తి పెరగడం వలన వాటి ధరలు నియంత్రణలో ఉండడం, ఆహార ధాన్యాల ధరల సూచిక కేవలం 0.95 శాతం మాత్రమే నమోదు కావడం విశేషమే. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. సాధారణ ధరల సూచిక నిర్మాణంలో కేవలం సంప్రదాయంగా ఆహార ఉత్పత్తులు ఇతర అత్యవసర సరుకులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. మన ప్రజలు విద్య, వైద్య రంగాలపై చేస్తున్న ఖర్చును నగరాలలో ద్రవ్యోల్బణం సూచికలో పరిగణించడం లేదు. ప్రభుత్వ రంగ విద్య, వైద్య రంగాలు నిర్వీర్యమై పేద వర్గాలు కూడా అత్యధిక డబ్బు చెల్లిస్తూ ఆయా సేవలు కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రజలు చేస్తున్న ఈ వ్యయాన్ని ధరల సూచిక అంచనాలో పరిగణించడం లేదు. దేశంలో 50 శాతం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. కోవిడ్ తర్వాత ప్రైవేట్ విద్య, వైద్య రంగాల సేవలతో పాటు మందుల ధరలు అనేక రెట్లు పెరిగినప్పటికీ దాన్ని ధరల సూచిక అంచనాలలో పరిగణించడం లేదు. ఉన్నత విద్యను అభ్యసించిన దేశ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ ఆదాయ అవకాశాలను కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. అసంఘటితరంగాలలో కూడా ముఖ్యంగా నిర్మాణ రంగంలో శ్రామికుల అడ్డాల వద్ద ఉపాధి లభించక నిరాశకు గురవుతున్నారు. కొనుగోలు శక్తి లేక రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కుప్పకూలినాయి. సాంఘిక భద్రత లేక కోట్లాది శ్రామికులు అశాంతికి లోనవుతున్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు శుభ సూచకం కాదు. గత రెండు దశాబ్దాల నుంచి వివిధ రంగాలలో కార్పొరేటీకరణ జరుగుతున్న పరిస్థితులలో వేతనాలు నియంత్రించబడుతున్నాయి, అదనపు పని గంటలు కూడా పెరుగుతున్నాయి. కార్పొరేట్ %-% అసంఘటిత రంగంలో ఒకటి రెండు శాతం ఉద్యోగులకు మాత్రమే ఒక మోస్తరు స్థాయి వేతనాలు చెల్లిస్తున్నారు, అత్యధిక శాతం కార్మికులకు వేతనాలు తగ్గిపోతున్నాయి. మరోపక్క కార్పొరేట్ సంస్థల వార్షిక నికరాదాయాలు అనేక రెట్లు పెరుగుతున్నాయి. ఇదే మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారు.పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ మన దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల గురించి ఇప్పుడు మారుతున్న పరిస్థితులలో పునరాలోచించాలి. వివిధ వర్గాల ప్రజలపై ఆర్థిక సంస్కరణల మంచీ చెడులను అంచనా వేయాలి. వ్యవస్థ మొత్తం ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోకముందే తగిన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. మధ్యతరగతి ప్రజలపై ప్రత్యక్ష పన్నులను తగ్గించి ప్రభుత్వ, ప్రైవేటు అసంఘటిత రంగాలలో కనీస వేతనాలను, రైతులకు గిట్టుబాటు ధరలను పెంచాలి.ప్రధానమంత్రి మోదీ మన ఆర్థిక వ్యవస్థలో, ఆదాయ పంపిణీలో గల లోపాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూనే తగిన స్థాయిలో వేతనాలు చెల్లించనిదే సమగ్ర డిమాండ్ పెరగడం సాధ్యపడదనీ 1929-%-%30 నాటి మహా ఆర్థిక మాంద్యం సందర్భంలో ప్రముఖ ఇంగ్లీష్ అర్థశాస్త్రవేత్త జె.ఎం.కీన్స్ చెప్పిన విధంగా కార్పొరేటు సంస్థలకు ఊడిగం చేయడం కాస్త మాని, అసంఘటిత శ్రామికుల పనిగంటలు తగ్గిస్తూ వేతనాలు పెంచడం ద్వారానే ఆర్థిక వ్యవస్థలో ఏర్పడుతున్న మాంద్యం లక్షణాలను నివారించడానికి వీలవుతుందని విధానకర్తలు గుర్తెరగాలి. నిర్లక్ష్యం చేస్తే నిరాటంకంగా దోపిడీ చేసే కార్పొరేట్ వ్యవస్థతో పాటు, దాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు కూడా ప్రజల ఆగ్రహానికి మట్టికరిచే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి.

## అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి** – ఈ కేంద్రాల్లో సేవలను మరింత మెరుగుపరచడానికి, కార్యకర్తలపై పనిభారాన్ని తగ్గించడానికి ప్రతి కేంద్రానికి ఒక సహాయకురాలిని నియమించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కొత్తగా 4,687 సహాయకుల పోస్టులను మంజూరు చేస్తూ వాటి భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈ నియామకాలకు పదో తరగతి విద్యార్హతగా నిర్ణయించే అవకాశం ఉంది.మరోవైపు, అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల్లో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. పదో తరగతి ఉత్తీర్ణులైన 4,687 మంది మినీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా గుర్తిస్తూ వారి గౌరవ వేతనాన్ని నెలకు రూ.11,500కు పెంచింది. తాజాగా సహాయకుల నియామకాలకు కూడా అనుమతి ఇవ్వడంతో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడనుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో మహిళా, శిశు సంక్షేమ శాఖ త్వరలోనే నియామకాలకు సంబంధించిన ప్రకటన విడుదల చేయనుంది.

## విరిగిన ఎముకలను అతికించేందుకు ఫెవిక్విక్ లాంటి గమ్

**మొదటిపేజీ తరువాయి** – సర్ రన్ రన్ షా ఆసుపత్రి అసోసియేట్ చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ లిన్ షాన్‌ఫింగ్ ఈ ఆవిష్కరణ వివరాలను పంచుకున్నారు. "మేము కొత్తగా అభివృద్ధి చేసిన ఈ గ్లూ, కేవలం రెండు లేదా మూడు నిమిషాల్లోనే విరిగిన ఎముకలను అతికిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం జరుగుతున్న ప్రదేశంలో కూడా ఇది ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుంది" అని ఆయన వివరించారు.సాంప్రదాయ పద్ధతుల్లో ఎముకల ఆపరేషన్ చేయాలంటే రోగి శరీరానికి పెద్ద కోత పెట్టి, లోపల స్టీల్ ప్లేట్లు లేదా రాడ్లు అమర్చాల్సి ఉంటుంది. ఇది రోగికి తీవ్ర నొప్పితో పాటు, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, ఈ కొత్త బోన్ గ్లూను ఒక సూది ద్వారా సులభంగా విరిగిన ప్రదేశంలోకి ఇంజెక్ట్ చేయవచ్చు. దీనివల్ల పెద్ద కోతల అవసరం ఉండదు, ఆపరేషన్ సమయం గణనీయంగా తగ్గుతుంది. నీరు, రక్తం ఉన్న చోట కూడా ఇది తన పటుత్వాన్ని కోల్పోకుండా ఎముకల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది.ఈ ఆవిష్కరణ భవిష్యత్తులో ఆర్థోపెడిక్ చికిత్సల స్వరూపాన్నే మార్చేస్తుందని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోగులకు నొప్పిలేని, సులభమైన చికిత్స అందించి, వారు త్వరగా కోలుకునేందుకు ఇది దోహదపడుతుంది. ప్రస్తుతం మరిన్ని క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, దీని భద్రతను, ప్రభావాన్ని పూర్తిగా నిర్ధారించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమై ఉన్నారు.

## అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోంది

**మొదటిపేజీ తరువాయి** – పవన్ హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్లాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్లి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయపడ్డారు.కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన



స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకెళ్లాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు కూమిటీలోని నేతలకు సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్, విశ్లేషకుల ముసుగులో రెచ్చగొట్టే వారిని, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు.వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికీ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపైనా జనసేన పార్టీ కేడర్‌కు డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం- ఇంకో ఆవర్తనం

**మొదటిపేజీ తరువాయి** – బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇదివరకట్లాగే- మరో విడత రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ జిల్లాల వరకు అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షపాతం నమోదు కావొచ్చు. పిడుగులు పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద,శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీహోర్డింగ్స్ వద్ద ఉండకూడదని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. తాజాగా ఏర్పడిన అల్పపీడనం.. బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంపై విస్తరించి ఉంది. పశ్చిమ- మధ్య ప్రాంతం, దానికి ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా కదులుతోంది. ఉత్తరాంధ్రతో పాటు పొరుగునే ఉన్న ఒడిశా దక్షిణ ప్రాంత జిల్లాల తీరం దిశగా క్రమంగా ఇది విస్తరిస్తోంది. వచ్చే 24 గంటల్లో ఈ అల్పపీడనం.. ఛత్తీస్ గఢ్ తూర్పు ప్రాంత జిల్లాల గగనతలానికి చేరుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. దీనికి అనుకూల వాతావరణం నెలకొని ఉంది. " మరో అల్పపీడనం – ఈ జిల్లాల్లో ఇక కుంభవృష్టి, తాజా హెచ్చరిక..!!" దీనికి అనుబంధంగా మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో ఆదివారం ఏపీ వ్యాప్తంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కొన్నిచోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, ఉత్తర కోస్తా జిల్లాలైన అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు పడొచ్చు. ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్లతో పాటు రాయలసీమ రీజియన్ లోని కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. గుంటూరు, పల్నాడు, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య రాయచోటి జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని అన్నారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద ఉండకూడదని సూచించారు.

## మణిపుర్ ప్రజలకు నేనున్నా మీ వెంట భారత ప్రభుత్వం ఉంది

**మొదటిపేజీ తరువాయి** – ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపుర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపుర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపుర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

**బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ**

అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి .అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

**రెండు రైళ్లు ప్రారంభం**

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్‌లో ఉన్నారు.ఐజ్వాల్-దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్‌లుగా మారాయని తెలిపారు."2014 కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి నిత్యావసర వస్తువులపై 27 శాతం పన్ను ఉండేది. ఇవాళ వాటిపై కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ పాలనలో మందులు, పరీక్షా కిట్లు, బీమా పాలసీలపై భారీగా పన్ను విధించేవారు. అందుకే ఆరోగ్య సంరక్షణ ఖరీదైందిగా ఉండేది. సాధారణ కుటుంబాలకు బీమా అందుబాటులో లేదు. కానీ ఇప్పుడు ఇవన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్త జీఎస్టీ రేట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు మందులను మరింత ధరలను తగ్గిస్తాయి. సెప్టెంబర్ 22 తర్వాత, సిమెంట్, నిర్మాణ సామగ్రి చౌకగా మారుతుంది. సంస్కరణల్లో భాగంగా చాలా హోటళ్లపై %+గూ% కేవలం 5శాతానికి తగ్గించాం" అని మోదీ తెలిపారు.

## ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం

**మొదటిపేజీ తరువాయి** – దేశ రాజధాని ఢిల్లీలో H3N 22 ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు.

**ఏమిటీ H3N 2 వైరస్?**

H3N 22 అనేది ఇన్ ఫ్లుయెంజా-ఏ వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. ఇది సాధారణంగా సీజనల్ ఫ్లూ, జలుబుకు కారణమవుతుంది. ఇది మన శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది.

**లక్షణాలు ఎలా ఉంటాయి?**

ఈ వైరస్ సోకినవారిలో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, పొడి దగ్గు లేదా కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయి. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, నీరసం, అలసట వంటివి కూడా బాధిస్తాయి. కొందరిలో, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో వాంతులు, విరేచనాలు కూడా కనిపించవచ్చు.

**నివారణ, చికిత్స**

ఈ ఫ్లూ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండాలి. సీజనల్ ఇన్ ఫ్లుయెంజా టీకా తీసుకోవడం వల్ల వైరస్ తీవ్రతను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ వైరస్ సోకితే, వైద్యుల సలహాతో పారాసెటమాల్ వంటి మందులు వాడాలి. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవడం, నీరు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. సాధారణంగా 5 నుంచి 7 రోజుల్లో లక్షణాలు తగ్గుముఖం పడతాయి.

**వీరికి ప్రమాదం ఎక్కువ**

అయితే, కొందరి విషయంలో ఈ వైరస్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

## హైదరాబాద్ చుట్టూ 3 భారీ రైల్వే టెర్మినళ్లు

**మొదటిపేజీ తరువాయి** – నిర్మాణానికి రైల్వే శాఖ ముందుకొచ్చింది. ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ప్రధాన నగరాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే రైళ్లను, ఆయా నగరాల మీదుగా ఇతర ప్రాంతాల కు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లను వాటి శివారు ప్రాంతాలకు పరిమితం చేస్తున్నారు. అదే రీతిలో హైదరాబాద్ చుట్టూ 3 రైల్వే టెర్మినళ్లను ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ (ట్రిపులార్) మధ్యలో నిర్మించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించి అందు బాటులోకి తీసుకువచ్చింది. వికారాబాద్-ముంబయి మార్గంలో రామచంద్రాపురం మండలంలోని నాగులపల్లి టెర్మినల్ కట్టాలనే డిమాండ్ ఇప్పటికే ఉంది. దీంతోపాటు మహబూబ్‌నగర్-బెంగళూరు మార్గంలో జూకల్-శంషాబాద్, నిజామాబాద్-నాందేడ్ మార్గంలో డబిల్‌పుర్-మేడ్చల్ టెర్మినళ్లపై రైల్వే శాఖ దృష్టి పెట్టింది. ప్రతిపాదిత స్టేషన్ల వివరాల్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. %శూశ్రీంశీ =ముఃు ఊాజ% -2025 నియామక పత్రాల జారీ వేళ కీలక నిర్ణయం..!! ప్రస్తుతం హైదరాబాద్ పరిధిలో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ ప్రధాన స్టేషన్లపై ఒత్తిడి అధికంగా ఉంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి స్టేషన్లకు చేరుకునేందుకు గంట, గంటన్నర సమయం పడుతోంది. ఉదయం ఆయా స్టేషన్లలో ప్లాట్‌ఫారాల సమస్య అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ మూడు టెర్మినళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అవి అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు ఇబ్బందులతో పాటు ప్రధాన స్టేషన్లపై ఒత్తిడి తగ్గనుంది. జీహెచ్ఎంసీ పరిధిలో 2025లో 1.13 కోట్లుగా ఉన్న జనాభా, 2031లో 1.84 కోట్లకు, 2047లో 3.30 కోట్లకు పెరుగుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది.ఈ అంచనాలకు అనుగుణంగా ఈ భారీ టెర్మినల్స్ కు ప్లాన్ చేస్తున్నారు. వీటి ద్వారా ఆ ప్రాంతాల్లో భూముల ధరలు పెరగటం.. ఎకనామిక్ యాక్టివిటీ పెరిగే అవకాశం ఉంది.

## కొడంగల్ కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం

**మొదటిపేజీ తరువాయి** – వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు.ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నష్టాలు వస్తున్నాయి మెట్రో రైలు నడపలేం

**మొదటిపేజీ తరువాయి** – భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు.గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 14- 09 - 2025

# ఆర్టీసీ యాత్రాధానం

## మానవసంబంధాల వారధి-మానవత్వపు బహుమతి

## డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన.** : దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "యాత్రాదానం" అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం పొందుతారు. సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులలోనూ ఆనందాన్ని పంచుకోవచ్చు.సమాజహితానికి ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు ఈ యాత్రాదానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం కార్యక్రమాన్ని ఆర్టీసీ ప్రారంభించింది. యాత్రాదానం బస్సుల బుకింగ్ కోసం నర్సంపేట డిపో 9959226052, 9866314253 నెంబర్లను సంప్రదించగలరని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ గారు తెలిపినారు.

# రోడ్డు కుంగితే మాకేంటి ??!







**కొత్తగూడ తెలంగాణ సేన :** రాంపూర్ నుండి ఓటాయి కి వెళ్ళే ఆర్ అండ్ బి రింగు రోడ్డు కుందనపల్లి క్రాస్ సరసన పల్లి మధ్యలో ఉండే కల్వర్టు రోడ్డు పూర్తిగా కుంగి పోయినది రాత్రి సమయంలో వచ్చే ప్రయాణికులకు తప్పని తిప్పలు.. జేర ఆదమర్చిన ప్రాణాలు పోయే పరిస్థితి పలుమార్లు ఇట్టి విషయాన్ని తెలిపిన పట్టించుకున్న అధికారులు లేరు రోడ్డు కుంగితే మాకేంటి అన్నట్టు ప్రవర్తిస్తున్న అధికారులు అధికారుల తీరుల పై వాపోతున్న ప్రజలు

# కీర్తి శేషులు వంటేరు వజ్రమ్మ కు నివాళి అర్పించిన ఎంపీ ఈటెల రాజేందర్



**తెలంగాణ సేన :** ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని శనివారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కీర్తి శేషులు వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన ఎంపీ ఈటెల రాజేందర్ అనంతరం ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి వారి సోదరులు సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు బుద్ద మహేందర్,ఐలయ్య,లక్ష్మణ్ గౌడ్ ,అశోక్ గౌడ్,గుర్రం శ్రీధర్, సురేష్, సుంకు కుమార్, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఇటిక్యాల లో పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన ర్యాలీ




**సిద్దిపేట** జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో శనివారం హైదరాబాద్ బేగంపేట్ కు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, వాలంటరీస్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన బేగంపేట్ డిగ్రీ విద్యార్థులకు ప్రోగ్రామ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేఖ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్






**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 13 :** ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం 75వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కమలాపూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, ఈ దేశానికి రైతు మరియు చేనేత కార్మికుడు రెండు కళ్ళలాంటివారని, దేశానికి రైతు ఎంత ముఖ్యమో చేనేత కార్మికుడు కూడా అంతే ముఖ్యమని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపినారు. ఇందిరమ్మ గృహాలలో, డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో నిరుపేద చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తామని చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన ఏ సంక్షేమ ఫలాలనైనా అందించడానికి కృషి చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళీ శాఖ ఎడియం, డిఓ మేనేజర్ సామల దామోదర్, తాటిపాముల రాములు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 13** ఈరోజు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశంలో మార్కెట్ యార్డులో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి చొరువతో మంజూరైన %=o%.89 లక్షల నిధులతో చేపట్టే మార్కెట్ పాలకవర్గ భవన నిర్మాణము మరియు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాలపై చర్చించనైనది. అనంతరం ఇటీవల రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల ఫోరం డైరెక్టర్ గా నియమితులైన తౌటం ఝాన్సీరాణి రవీందర్ గార్లను పాలకవర్గ సభ్యులు మరియు మార్కెట్ సిబ్బంది శాలువతో సత్కరించనైనది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, కెత్తె విజయేందర్, మిల్కూరి శ్రీనివాస్, ఆకినపల్లి బిక్షపతి, చకిలం దయాకర్, ఓరుసు తిరుపతి , వంటకాల అనిల్ రెడ్డి ,నెగ్గుల లింగయ్య ,యాకూబ్ పాషా, కిన్నెర కృష్ణమూర్తి, మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

## ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి

## ఎస్పీ మహేష్ బి.గితే





**వేములవాడ, సెప్టెంబర్ 13 (తెలంగాణ సేన) :** రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న కోనరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ





**కోనరావుపేట, సెప్టెంబర్ 13 (తెలంగాణ సేన) :** కొనరావుపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ,మాజీ ప్యాక్స్ చైర్మన్ అబ్బాసాని శంకర్ గౌడ్, మరిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మాట్ల అశోక్,బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్,ప్యాక్స్ డైరెక్టర్ తదితరులు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ . రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్,మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్బాసాని శంకర్ గౌడ్,మర్రిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మాట్ల అశోక్,కొలనూరు ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, మాజీ వార్డు సభ్యులు శంకరవ్వ, బొడ్డు కిషన్ సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు..బిఆర్ఎస్ పార్టీలో దొరల పాలనలో తమకు సరైన గుర్తింపు లేదని, బీసీ బిడ్డ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో పనిచేస్తామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు

# వాగ్దేవి హైస్కూల్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు





**తానూర్, సెప్టెంబర్ 13:తెలంగాణ సేన న్యూస్ :** తానూర్: మండల కేంద్రంలోని వాగ్దేవి హైస్కూల్‌లో శనివారం హిందీ దివస్‌ను పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీ భాషా పండితులను సత్కరించారు, అలాగే, తెలుగు దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా సన్మానించడం విశేషం,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యతను, జాతీయ భాషగా దాని పాత్రను విద్యార్థులకు వివరించారు,

ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అవినాష్, సుమలత, ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి 'కళా ఉత్సవ్' పోటీల్లో అద్భుతంగా రాణించిన వాగ్దేవి విద్యార్థులు





**తానూర్,సెప్టెంబర్:తెలంగాణ 13 :తెలంగాణ సేన న్యూస్. :** తానూర్:మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యా నికేతన్ హైస్కూల్ విద్యార్థినులు జిల్లా స్థాయి 'కళా ఉత్సవ్' పోటీల్లో అద్భుతంగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు,శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్లో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థినులు పి. చైతన్య, సంస్కృతి, లౌక్య, ప్రాప్తి, మరియు ఎస్. చైతన్య లు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి, వారి ప్రతిభను గుర్తించిన పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ వారిని అభినందించి, బహుమతులను అందించారు,ఈ కళా ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థినులు తెలిపారు, వాగ్దేవి విద్యార్థుల కళా ప్రదర్శన 'అదుర్స్' అని అందరూ కొనియాడారు..

# రాజీ మార్గమే అత్యుత్తమ మార్గం

## జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ




**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన సెప్టెంబర్ 13 :** ప్రశాంతమైన జీవన విధానానికి రాజీమార్గమే అత్యుత్తమ మార్గం అని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భార్య భర్తల మధ్య వచ్చే తగాదాల వల్ల ఎన్నో రకాల కేసులు నమోదయితున్నాయని అన్నారు. వరకట్నం కేసు, గృహ హింస కేసు, హిందూ వివాహ చట్టం ప్రకారం కేసు, జీవన భృతి కేసు తదితరాలు నమోదవుతున్నాయని వీటన్నిటికీ భార్యాభర్తల మధ్య సుహృద్భావమే పరిష్కారమని అన్నారు. ఒక కేసులో రాజీ పడినట్లయితే మిగతా అన్ని కేసులు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. పూర్వకాలంలో రోడ్డు ప్రమాదాల కేసులు తక్కువగా నమోదయ్యేవని కానీ, ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాద కేసులు సర్వసాధారణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే కక్షిదారుల విలువైన సమయము మరియు డబ్బు కూడా ఆదా అవుతుందని అన్నారు. కోర్టులలో కేసులు తీర్పు అయినట్లయితే వాటిపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని కానీ, లోక్ అదాలత్ అవార్డుపై అప్పీలు ఉండదని ఇది సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని న్యాయమూర్తి వివరించారు. జాతీయ లోక్ అదాలత్ కు సహకరిస్తున్న న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు తక్కువ సమయంలో అంతిమమైన పరిష్కారం లభిస్తుందని కావున అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడినట్లయితే అంతకుముందు ఆ కేసులో ఏదైనా కోర్టు ఫీజు చెల్లించినట్లయితే దానిని తిరిగి పొందవచ్చు అని ఆమె తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏ. ప్రేమ్ చందర్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్ అర్వపల్లి, న్యాయవాదులు, భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ బ్యాంకులు, కెనరా బ్యాంక్ అధికారులు, భారత్ సంచార్ నిగం లిమిటెడ్, మరియు ఇతర బ్యాంక్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకొని కలిసి ఉంటున్న భార్యాభర్తలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించి వారికి మొక్కను బహుకరించారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం....

## - దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి బై ఎలక్షన్ కు రండి

## - బీఆర్ఎస్ నేత కంచర్ల రవి గౌడ్





**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 13 (తెలంగాణ సేన) :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేత కంచర్ల రవి గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.శనివారం సిరిసిల్ల పట్టణంలోని చేనేత విగ్రహ ఆవరణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ,దమ్ము, ధైర్యం ఉంటే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బై ఎలక్షన్లలో పోటీ చేయాలని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటని రవి గౌడ్ అన్నారు.ధైర్యం లేకపోవడం వల్లే వారు రాజీనామా చేయకుండా పదవులకు అతుక్కుపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని, ఇప్పుడు బీఆర్ఎస్ లోనే ఉన్నామని చెప్పడం ప్రజలను అవమానించడమేనని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రజలు మీ అందరినీ అసహ్యించుకుంటున్నారని తెలిపారు."రేవంత్ రెడ్డి పాట పాడుతూ తిరిగే మీరు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు రావడం ఎందుకు..? ప్రజల కష్టాలపై మాట్లాడే ధైర్యం మీకుందా...?" అని ఆయన ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. ఇప్పటికైనా దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో ఎస్.కే. అఫ్రోజ్, బూత్కురి శివరాజ్, కోడం వెంకటేశం, ముద్దం అనిల్ గౌడ్, అందే సుదర్శన్, హరీష్, శ్రీనివాస రావు జగన్, నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం తిరిగి తిరిగి యాష్టకు వచ్చి యూరియా దొరకలేదని గడ్డి మందు తాగిన రైతు

**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మల్లెల నరసయ్య అనే రైతు తాను పది ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాడు, సరైన సమయానికి యూరియా వెయ్యాలని మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగళ్లపల్లి కి కొత్తగూడ సబ్ సెంటర్ కి తిరిగి తిరిగి దొరకటం లేదని చివరికి పంట ఎర్రబడుతుందని వ్యవసాయం పొలం దగ్గరికి వెళ్లి ఈసారి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి కూడా రాదు అని మనస్థాపంతో గడ్డి మందు తాగాడు.. హుటా హుటిన అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉత్తర తెలంగాణలో బీసీ సాధికారిత సంఘం భారీ సభ్యత్వ నమోదు ఉద్యమం ప్రారంభం

**- మొదటి విడతలోనే 50,000 బీసీ సభ్యత్వాల నమోదు లక్ష్యం**
**- పొలాస నరేందర్**
**- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన బీసీ ఉద్యమ నిర్మాణం లక్ష్యం**
**- బీసీల 56.3% జనాభా ఆధారంగా రిజర్వేషన్లు, ఆర్థిక సబ్ ప్లాన్ అమలుకై సంఘం డిమాండ్**
**- ఇది రిజర్వేషన్ల పోరాటం మాత్రమే కాదు... బీసీల ఆత్మాభిమాన ఉద్యమం**



**వేములవాడ,సెప్టెంబర్ 13 (తెలంగాణ సేన)** :ఉత్తర తెలంగాణలో బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి సమీప వారాలలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ ప్రకటించారు. గ్రామ స్థాయిలో బీసీ కమిటీలు ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా, మండల కమిటీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఆ కమిటీల నేతృత్వంలో ఆది స్థాయిల నుండి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన బీసీ ఉద్యమాన్ని చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ లో సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడనుందని తెలిపారు.పొలాస నరేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం, మొదటి విడుతలో ప్రతి నియోజకవర్గానికి సగటున 1,000 మంది సభ్యత్వాన్ని నమోదు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మొదటి విడతలో మొత్తం 50,000 మంది సభ్యులను నమోదు చేయడం మాత్రమే కాకుండా, అనంతర రెండు విడతలలో ఒక్కోసారి 50,000 మందికి పైగా సభ్యత్వాలను నమోదు చేయించి, మొత్తం 150,000 మంది సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకోవాలన్న సంకల్పంతో కార్యాచరణ సాగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ప్రస్థావన తోపాటు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సాధికారిత సంఘం బలోపేతం కోసం కూడా అనురూప చర్యలు జాతీయ స్థాయిలో చేపట్టబడుతాయి అని నరేందర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో బీసీలు 56.3% వంటివి ప్రకటించబడిన నేపథ్యంలో, బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు, ఆర్థిక సంక్షేమం, ఉపాధి, విద్యా అవకాశాలు, ప్రభుత్వ ప్రతిపాదనల సంఘటిత అమలును నిర్ధారించుకోవడం అత్యవసరమని సంఘం వర్గాలు అంటున్నాయని అన్నారు.బీసీల పట్ల ఉన్న హామీలను ఉన్నట్టు ఉద్యమమార్గంలో సాధించకుండా ఉండలేము.ఇది రాజకీయ అవసరమే కాకుండా సామాజిక న్యాయమూ, ఆర్థిక సమతుల్యానికి సంకేతంగా నిలవాలని,స్కీమ్‌లు, హామీలు మరియు డిమాండ్లు గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలిచ్చిన హామీలను గుర్తు చేస్తూ 42% బీసీ రిజర్వేషన్లు, బీసీలకు తెలియజేయాల్సిన ప్రత్యేక సబ్-ప్లాన్ రూపొందించి ప్రతి అయిదు సంవత్సరాలకు లక్ష కోట్ల స్థాయిలో నిధుల ఇండికేషన్, జయశంకర్ సార్ పేరుతో అన్ని జిల్లాల్లో బీసీ ఐక్యత భవనాల నిర్మాణం, బీసీ ఫెడరేషన్లను ఆర్థిక కార్పొరేషన్లుగా మార్పు చేయడం, కులాల వారీగా ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం, బీసీ విదేశీ విద్యా నిధి కోటాను పెంపు చేయడం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిల విడుదల వంటి ప్రధాన డిమాండ్లను మీడియా మరియు ప్రభుత్వాలకు సమక్షం ద్వారా వేష్టించనున్నట్లు ప్రకటించారు.గ్రామ కమిటీల స్థాపనతో పాటు, ప్రతి మండల కేంద్రంలో కమిటీ కార్యాలయాల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కేంద్రాల విధివిధానాల పోతు, సంక్షేమ జాగ్రత్తల శిక్షణా శిబిరాలు, మౌఖిక ప్రచారాలు మరియు సంకల్ప సమావేశాల ద్వారా పటిష్టంగా ప్రగతి సాధించబడనుందని,అలాగే సభ్యత్వ నమోదు డేటాను శుద్ధి చేసి, బీసీ సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా డేటాబేస్ రూపకల్పనపై టెక్నికల్ బృందాలు పని చేస్తున్నట్లు తెలిపారు.గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒకే దృఢ సంకల్పంతో నిర్వహిస్తేనే బీసీల హక్కులు, కోటా, వనరుల వర్గీకరణను ఖచ్చితంగా పొందగలమని,ప్రజా సంఘాల భాగస్వామ్యం,బీసీ సంఘాలు, కృషిపరిశీలకులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు మరియు స్థానిక రాజకీయ నాయకుల సహకారంతో ప్రచారాలు మేల్కొల్పబడతాయని అన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్**





**నిర్మల్ :సెప్టెంబర్ 13:తెలంగాణ సేన న్యూస్: కోర్టు** కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రబింద్ర హైస్కూల్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**ముధోల్ సెప్టెంబర్ 13:తెలంగాణ సేన న్యూస్.** : ముధోల్:మండల కేంద్రంలోని రబింద్ర హైస్కూల్‌లో శనివారం హిందీ దివస్‌ను పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీ భాషా పండితులను సత్కరించారు, అలాగే, తెలుగు దినోత్సవాన్ని పురస్కరిం చుకుని తెలుగు భాషా ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా సన్మానించడం విశేషం, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యతను, జాతీయ భాషగా దాని పాత్రను విద్యార్థులకు వివరించారు,,ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్ అసంవర్ సాయినాథ్ కరస్పాండెంట్ రాజేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత పైసలతో వీధిలైట్లని వేయించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నలపరాజు పద్మ స్వామి



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 13:- (తెలంగాణ సేన):** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం, సర్వేల్ గ్రామంలో కొన్ని చోట్ల విధి లైట్స్ లేకపోవడం వలన, చీకటి మయంగా మారడంతో చలించిన ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నలపరాజు పద్మ స్వామి, తన వంతు కృషిగా అత్య అవసరం ఉన్న చోట వారి యొక్క స్వంత డబ్బులతో, వీరమళ్ళ గోపాల్ ఇంటి దగ్గర, ఇనుప స్తంభం వేయించి 36 వాట్స్ ఎల్ఈడి బల్బు, గుండె శ్రీశైలం ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి, ఈసం యాదయ్య మాజీ ఎంపీటీసీ ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి బల్బు వెలిగించి వారి యొక్క అవసరాలను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా నలపరాజు పద్మ స్వామి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సర్వేల్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరి ఎంతో అభివృద్ధికి కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈసం యాదయ్య, తంగలపల్లి అనంతం చారి, శేఖర్, సత్యనారాయణ, వీరమళ్ల గోపాల్, జంగయ్య, చిలకరాజు మల్లేష్, శ్రీశైలం, తదితరలున్నారు.

# ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది



**భైంసా, సెప్టెంబర్ 13, తెలంగాణ సేన న్యూస్. :** ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్-2025' కార్యక్రమం భైంసాలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి ఎంపికైన 80 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. విద్యారంగంలో ఉపాధ్యాయులు అందించిన అమూల్యమైన సేవలను గుర్తించి, వారిని సన్మానించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ ప్రధాన అతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా ప్రారంభించి భారత రాష్ట్రపతిగా ఎదిగారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమైనది. ఆనందిత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను సమానంగా గౌరవిస్తుంది," అని పేర్కొన్నారు. ఫౌండేషన్ స్థాపన నుండి విద్యార్థులు మరియు యువత కోసం ఉచిత మోటివేషనల్ సెషన్లు, రక్తదాన శిబిరాలు, పాలిటెక్నిక్, టిఎస్ఆర్‌జెసి వంటి కోర్సులకు ఉచిత కోచింగ్‌ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనందరావు పటేల్, సిద్ధంవర్ వివేకానంద ఆత్మ చైర్మన్ భైంసా,లయన్స్ ప్రెసిడెంట్ కదం మోహన్ రావు పటేల్, ఎ. సుభాష్ ఎంఈఓ భైంసా, బి వి రామనారావు పిఆర్‌టియు,, ఎస్‌టియు శ్రీనివాస్, తపస్ రాజేశ్వర్ ఆర్, లక్ష్మణ్ జాదే, పుండలిక్ గుండరావు, రచేవాడ్ గంగాప్రసాద్, అనీల్ దుగ్గే, ప్రకాశ్ పార్వజీ, ముస్తాక్, రవీనా, వీణ తదితరులు పాల్గొన్నారు. అతిథులు ఆనందిత ఫౌండేషన్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాలను శ్లాఘించారు. కార్యక్రమంలో వినోద భాగంగా ప్రముఖ సింగర్ తోట లక్ష్మణ్ ఆటలు, పాటలతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు యోగేష్ మాస్టర్ యొక్క అద్భుతమైన క్లాసికల్ డాన్స్ ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఆనందిత ఫౌండేషన్ నిర్వాహకులు వాడేకర్ లక్ష్మణ్ ఉపాధ్యాయుల సేవలను సమాజానికి చాటిచెప్పి, యువతలో విద్యాసక్తిని పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయులకు మరింత ప్రేరణ కలిగించి, విద్యారంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెండు కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి





**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 13:- (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ మాతృమూర్తి బిట్టు అండాలు మృతి చెందిందని విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఆమె అకాల మరణం పట్ల చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదేవిధంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల మరణించిన వార్త తెలుసుకొని వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి. పిల్లల చదువులకు సహకరిస్తానని తెలియజేశారు. నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పరగోని అంజయ్య తల్లి ఉప్పరగోని నర్సమ్మ ఇటీవల మరణించిన వార్త తెలుసుకొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను పరామర్శించి 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యోగ శిక్షకురాలికి మాజీ ఎమ్మెల్యే సన్మానం



**భైంసా:సెప్టెంబర్ 13: తెలంగాణ సేన న్యూస్ :** భైంసా మండలం లోని దేగాం గ్రామానికి చెందిన యోగ శిక్షకురాలు వెంకటోళ్ల స్రవంతి మూడు సంవత్సరాల నుండి యోగ శిక్షకురాలి వివిధ యోగ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో,తన యొక్క ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో అదిలాబాద్ లో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో నిర్మల్ జిల్లా నుండి పాల్గొని నాలుగవ స్థానంలో నిలిచారు.నిన్న జరిగిన నిర్మల్ జిల్లా స్థాయియోగ పోటీలు తానూర్ మండల కేంద్రంలోని ఎమ్ ఎస్ ఆర్ గార్డెన్ లో జిల్లా స్థాయి నాలుగవ యోగ మహిళల సీనియర్ వయస్సు స్థాయిలో కేటగిరి (డీ) లో ప్రథమ స్థానం లో వచ్చిందుకు. యోగ అశోషియన్ ఆధ్వర్యంలో వెంకటొళ్ళ స్రవంతి కీ మేమాఅంటో, షీల్డ్ తో బహుకరించారు. అందులో భాగంగా ఈరోజు మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డీ నివాసంలో విడీసి ఆధ్వర్యంలో ఆమెకు సన్మానం చేయడం జరిగింది. అంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం జరిగింది.ప్రతి ఒక్కరు తమ వంతు రోజూ వారీ జీవన విధానం లో ఉదయపు నడక, యోగ ఆసనాలు చెయ్యడం వలన మనిషీ శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉంటారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విడీసీ చైర్మన్ టేకుల లింగాన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ జడ్పటిసి సూర్యం రెడ్డీ,మాజీ మాజీ వార్డ్ మెంబర్ అప్పం గోవర్ధన్ రెడ్డి, నాయకులు అయిండ్ల, మోహన్ రెడ్డి, గడ్డిగరి చందూ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తలు సేవా పక్షం కార్యక్రమాలతో ప్రజాసేవలో ముందుండాలి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్**




**చందుర్తి,సెప్టెంబర్ 13 (తెలంగాణ సేన) :** బీజేపీ కార్యకర్తలు సేవా పక్షం కార్యక్రమాలతో ప్రజాసేవలో ముందుండాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో జరిగిన సేవా పక్షం కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 17న మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు, 18న ఆత్మనిర్భర్ భారత్-స్వచ్ఛ భారత్, 21న నమో మారథాన్, 25న బూత్ స్థాయిలో మొక్కల నాటకం, 27న దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 2న మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం యాదవ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్తసత్తయ్య,కౌన్సిల్ మెంబర్ పోంశెట్టి రాకేష్, మండల అధ్యక్షుడు విజేందర్, ప్రధాన కార్యదర్శులు మర్రి మల్లేశం, గంగరాజు, మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్, గడిగొప్పుల జీవన్, నాయకులు చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శులు బంధం తిరుమల్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్, సేవా పక్షం ప్రోగ్రాం కన్వీనర్ చింతకుంట సాగర్, కో-కన్వీనర్లు బోరుగాయ తిరుపతి, గోస్కుల కమలాకర్, చిర్రం తిరుపతి, ఎల్లాల తిరుపతి రెడ్డి, మ్యాకల జలంధర్, బందెల్ల వెంకటేష్, పాటి సుధాకర్, దుర్శెట్టి రాజు, కోటయ్య, పకిడే శ్రీకాంత్ తదితర బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జులు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు హామీ ఇచ్చిన పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలి



**నిర్మల్ :సెప్టెంబర్ 13:తెలంగాణ సేన న్యూస్.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు నెలకు రూ.4016 పెన్షన్‌ను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ (%జ×ుఖ%) జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణంలోని టీఎన్జీ భవనంలో జరిగిన తెలంగాణ బీడీ %ు% సిగార్ వర్కర్స్ యూనియన్ రెండవ జిల్లా మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఎఫ్ ఉన్న ప్రతి ఒక్క అర్హులైన బీడీ కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా, పెన్షన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రాజీనామా చేసిన కార్మికులందరికీ పెన్షన్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వేల మంది బీడీ కార్మికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన గుర్తుచేశారు. అదే విధంగా, బీడీ కార్మికులకు జరుగుతున్న వేతన దోపిడీని అడ్డుకోవాలని బొమ్మెన సురేష్ కోరారు. ప్రస్తుతం టేకేదార్లు 1000 బీడీలకు కేవలం రూ.250 మాత్రమే చెల్లిస్తున్నారని, అయితే ఏప్రిల్ నెల నుంచి పెరిగిన రూ.12 డీఏ ప్రకారం కార్మికులకు 1000 బీడీలకు రూ.262 చెల్లించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల ఆరోగ్య అవసరాల కోసం నిర్మల్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

ఈ మహాసభలో తెలంగాణ బీడీ & సిగార్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షులుగా పి. గంగామణి, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. రాధా, అనూష, కవిత భీంరావు, జిల్లా సహాయ కార్యదర్శులుగా అమృత, అక్షర, పెద్దన్న, లక్ష్మి, మరియు కోశాధికారిగా నవనీత ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా పక్వాడ మండల కార్యశాలలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**నిర్మల్ :సెప్టెంబర్ 13:తెలంగాణ సేన న్యూస్ :** ఈ నెల 17 న ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు అన్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ రూరల్ మండల సేవా పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు., సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతీ మండల కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ దేశాలకు భారత్ ను ఆదర్శంగా నిలిపిన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ మెడిసెమ్మే రాజు, నాయకులు ముత్యం రెడ్డి, జమాల్, అలివేలు మంగ, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు ఆకుల కార్తీక్, తో పాటు మండల నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ముధోల్,13సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్)** : ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ ఈనాడు రిపోర్టర్ రామారావు తండ్రి ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ బిఆర్ఎస్ సమన్వయ సభ్యులు, మాజీ జడ్పిటిసి లోలం శ్యాంసుందర్ శనివారం మండలంలోని విట్టోలి గ్రామంలో ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన మాజీ ఎంపిటిసి బండారి గంగాధర్,. మాజి ఎంపీటీసీ దేవన్న. శంకర్ ,విజయ్, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, సుధాకర్ తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

# ముసుగులో రౌడీయిజం చేస్తున్నారు వారిని కంట్రోల్ చేయండి.. పేర్ని నాని రిక్వెస్ట్




ఆర్ఎంపీ వైద్యుడిపై దాడి ఘటనను మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై కామెంట్ చేశాడని ఓ ఆర్ఎంపీ వైద్యుడిపై జన సైనికులు దాడి చేయడం దారుణమని మండిపడ్డారు. ఆర్ఎంపీ వైద్యుడిపై దాడి ఘటనను మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై కామెంట్ చేశాడని ఓ ఆర్ఎంపీ వైద్యుడిపై జన సైనికులు దాడిచేయడందారుణమని మండ పడ్డారు. వారిని పోలీసులు అదుపు చేయకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా ఒమారతారని ఆందోళన వ్యక్తం చేశారు.ఓ యూట్యూబ్ చానల్‌లో రిపోర్టర్ అడిగిన ప్రశ్నలకు కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం సత్రెంపాలెంగ్రా మానికిచెందిన ఆర్ఎంపీడాక్టర్‌గిరిధర్ సమా ధానమిస్తూ పవన్ కళ్యాణ్‌పై కామెంట్ చేశారు. దీనిపై జనసేన కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఆయన ఇంటి ముందు ధర్నాకు దిగారు. ఆయనపై దాడి చేసి బలవంతంగా క్షమాపణలు చెప్పించారు. ఈ ఘటనపై పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలపై ఆయన వ్యాఖ్యలు చేశారని.. ఆ మాత్రం దానికే ఆయనపై దాడి చేస్తారా అని పేర్ని నాని మండిపడ్డారు. జనసేన ముసుగులో రౌడీయిజం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిధర్ ఇంటికి వందమందికి పైగా జనసేన కార్యకర్తలు వెళ్లి బీభత్సం సృష్టించారని తెలిపారు. రజకుడనే చిన్నచూపుతోనే గిరిధర్‌పై దాడి చేశారని ఆరోపించారు. మరి పవన్ కళ్యాణ్‌ను మిగిలిన కులాలకు చెందిన వాళ్లు కూడా ప్రశ్నిస్తున్నారు కదా.. వాళ్ల మీద ఎందుకు ప్రతాపం చూపించలేకపోతున్నారని నిలదీశారు. దాడి చేయడానికి మీకు బలహీనులే మీకు కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు.జనసేన ముసుగులో ఉన్న గూండాలను కంట్రోల్ చేయాలని కృష్ణా జిల్లా ఎస్పీని పేర్ని నాని కోరారు. ఆ రౌడీలను కంట్రోల్ చేయకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నమస్కారం పెట్టలేదని పోలీసులను కొట్టే స్థితికి వచ్చారని.. జగన్ మోహన్ రెడ్డిని, నన్ను, నా కుమారుడిని కూడా నోటికొచ్చినట్లు తిడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని అన్నారు. గిరిధర్, సతీశ్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పెద్దారెడ్డిని జేసీ ఇంకా వదల్లేదా!

ముస్సిపల్ స్థలాన్ని ఆక్రమించి కేతిరెడ్డి తన నివాసాన్ని కట్టుకున్నారని పెద్దారెడ్డికి తాడిపత్రి ముస్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆయన ఇంటి వద్ద సర్వే చేపట్టారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య పోరు ఇంకా కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టకుండా జేసీ అడ్డుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు అనుమతి తీసుకుని మరీ తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. అయినప్పటికీ కేతిరెడ్డిపై జేసీ వేధింపులు ఆగడం లేదని తెలుస్తోంది. తాజాగా కేతిరెడ్డి నివాసానికి వెళ్లి ముస్సిపల్ అధికారులు కొలతలు వేశారు.ముస్సిపల్ స్థలాన్ని ఆక్రమించి కేతిరెడ్డి తన నివాసాన్ని కట్టుకున్నారని పెద్దారెడ్డికి తాడిపత్రి ముస్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆయన ఇంటి వద్ద సర్వే చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కేతిరెడ్డి.. తన ఇంటి వద్ద చేపట్టిన సర్వేను పరిశీలించారు. తన ఇళ్లు, స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను అందజేశారు. తన ఇంటి స్థలంలో ముస్సిపల్ స్థలం ఆక్రమించలేదని వివరించారు.కేతిరెడ్డి పెద్దారెడ్డి భవనానికి ముస్సిపల్ ప్లాన్ అప్రూవల్ లేదని.. 10 సెంట్లకు గానూ 12 సెంట్లలో ఇంటి నిర్మించారని తాడిపత్రి ముస్సిపల్ టౌన్‌ప్లా నింగ్ అధికారిణి సుజాత తెలిపారు. కొలత నివేదికను ఉన్నతాధిక ఓరులకు పంపుతామని పేర్కొన్నారు. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. కాగా, నా ఇంటికి ప్లానింగ్ ఉందో.. లేదో అధికారులే తెలియజేయాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. సర్వేలో 1వ ప్లాట్ నుంచి 16వ ప్లాట్ వరకు సర్వే చేయాలని.. ప్రతి ఒక్క నివేదికను తనకు కచ్చితంగా అందజేయాలని అధికారులను కోరారు. సర్వే తర్వాత మున్సిపాలిటీ స్థలం ఎంతఉన్నదితనకు నివేదిక అందజేయాలని ముస్సిపల్ అధికారులను కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు.ఎక్కడి నుంచి కొలిచినా, ఇరువైపులా కొలతలు వేయాలని.. మీరు కొలతలు వేసిన తర్వాత రాతపూర్వకంగా నివేదిక అందిస్తే.. ఏం చేయాలో అది చేస్తా అంటూనే.. మీరేం చేయాలో





అది చేయండని అధికారులతో వ్యాఖ్యానించారు.

# యూరియా సరఫరాకు కొత్తపద్ధతి

**యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి**

**తెలంగాణ రాష్ట్రంలోనే నాగర్‌కర్నూల్‌లో తొలిసారి**

**అక్టోబర్ 1 నుంచి కొత్త పద్ధతిలో పంపిణీ చేసేందకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**



యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా రైతులకు సంబంధించిన సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తున్నారు. డీలర్లు ఈ వెబ్‌సైట్ ఆధారంగానే యూరియాను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయాన్ని కీలక తీసుకున్నారు.కొన్నిచోట్ల అవసరం లేకున్నా వ్యాపారులు ఎరువుల్ని నిల్వ చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. వెబ్‌సైట్ విధానం ద్వారా అవసరమైన మేర యూరియా సరఫరా జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో రైతు ఎక్కడ యూరియా తీసుకున్నా, ఎన్ని బస్తాలు తీసుకున్నా ఈవెబ్‌సైట్ ద్వారా తెలుస్తుందని అధికారులు వివరించారు. నాగర్? కర్నూల్? జిల్లాలో వ్యవసాయ శాఖ వద్ద 3.13 లక్షల మంది రైతులకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఈ పద్ధతి ద్వారా యూరియా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఏవిధంగా పంపిణీ చేస్తారంటే? : యూరియా డిస్ట్రిబ్యూషన్ ఇన్ నాగర్‌కర్నూల్ అనే పేరుతో ఉన్న వెబ్‌సైట్‌కు సంబంధించి డీలర్లు, ఏవోలు, ఏఈవో తదితర అధికారులకు లాగిన్లు ఇస్తారు. రైతు పేరు, పట్టాదారు పాసుబుక్?, మండలం, గ్రామం, రైతు సెల్?ఫోన్? నంబరు, ఎన్ని ఎకరాలు తదితరాల సమాచారం వ్యవసాయ శాఖ ఉంది. ఈ సమాచారమంతా ఈ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు నాలుగు బస్తాలు, వరికి ఎకరాకు 2 బస్తాలు, మిగిలిన వాటికి ఎకరాకు ఒక్క బస్తా ప్రకారం అందులో నమోదు చేసి ఉంచుతారు.ఒకరైతుకు ఉన్న భూమి ఆధారంగా ఎన్ని బస్తాలకు అర్హుడు అనేది ఎంటర్ చేస్తారు. దీంతో ఏ రైతు ఎన్ని బస్తాలు తీసుకెళ్లారనే వివరాలు డిస్?ప్లే అవుతాయి. రైతులు ఏ పంటలు వేశారనే వివరాలను ఏఈవోలు నమోదు చేస్తారు. దీనివల్ల ఇష్టానుసారంగా యూరియా బస్తాలు తీసుకెళ్లే అవకాశం ఉండదు. యాసంగిలో నాలుగు లక్షల ఎకరాలు సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దానికి తగ్గట్టుగా యూరియాను కట్టుదిట్టంగా సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీనివల్ల యూరియా సంచిలు పక్కదారి పట్టే అవకాశం ఉండదు.డీలర్లకు తర్ఫీదు : ఎరువుల అమ్మకాలు జరిపే సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలతో పాటు ప్రైవేటుగా అమ్మకాలు చేసే డీలర్లకు వెబ్‌సైట్ నిర్వహణపై ఈనెల చివరి వారంలో ట్రైనింగ్?ను ఇవ్వనున్నారు. సులువుగా ఏ రకంగా నిర్వహించాలనే అంశంపై అవగాహన కల్పిస్తారు. నాగర్? కర్నూల్ జిల్లాలో రెండు వందల మంది వరకు ఎరువుల విక్రేతలు ఉన్నారు. వారందరికీ తర్ఫీదును ఇస్తారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి యశ్వంత్‌రావు మాట్లాడుతూ వెబ్‌సైట్‌ను సిద్ధం చేశామని, జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని అక్టోబరు 1వ తేదీ నుంచి అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి బస్తాకు లెక్క దొరుకుతుందని ఆయన వివరించారు. పక్కదారికి అవకాశం ఉండదని తెలిపారు.

# కేటీఆర్ ను చూస్తే జాలి వేస్తోంది

**కుటుంబ సభ్యుల ఒత్తిడితోనే కేటీఆర్ బయట తిరుగుతున్నారని ఎద్దేవా**

**బీఆర్ఎస్ పార్టీకి ఎన్ని లేపనాలు పూసినా బతకదని ఘాటు విమర్శ**

**కేటీఆర్ పర్యటనలతో డీజిల్ ఖర్చు తప్ప ఉపయోగం శూన్యమని సెటైర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను చూస్తే తనకు జాలి కలుగుతోందని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్ గద్వాల పర్యటన నేపథ్యంలో ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇంట్లోనూ, ఫామ్‌హౌస్‌లోనూ ఉండలేని పరిస్థితుల్లోనే కేటీఆర్ గాలికి తిరగడానికి బయటకు వచ్చారని అన్నారు.కుటుంబ సభ్యుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకోలేకే ఆయన జిల్లాల బాట పట్టారని మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. "ఒకవైపు సోదరి కవిత, మరోవైపు బావ హరీశ్‌రావు, ఇంకోవైపు తండ్రి కేసీఆర్ నుంచి వస్తున్న ఒత్తిళ్లతో కేటీఆర్ సతమతమవుతున్నారు. ఏం చేయాలో తెలియక, పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా జారుకుంటుండటంతో ఇలా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని, ఈ నిజాన్ని కేటీఆర్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని హితవు పలికారు. ఆ పార్టీకి ఎన్ని లేపనాలు పూసినా లాభం లేదని, అవినీతి కంపు తప్ప మరో వాసన రాదని తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ పర్యటనల వల్ల డీజిల్ ఖర్చు తప్ప మరే ప్రయోజనం లేదని, సోషల్ మీడియాలో స్టంట్ల కోసమే ఆయన సభలు పెడుతున్నారని ఆరోపించారు."బీఆర్ఎస్ చెప్పే చెత్త కబుర్లు వినడానికి తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన పాలమూరు ప్రజలు వారిని ఫామ్‌హౌస్‌కు పంపారు. వారి హయాంలో పాలమూరు-రంగారెడ్డి, తుమ్మిడిహట్టి, జూరాల వంటి కీలక ప్రాజెక్టులను గాలికొదిలేశారు" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే జూరాలపై రూ. 120 కోట్లతో కొత్త వంతెన నిర్మిస్తోందని తెలిపారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత తమ ప్రాంతానికి ఏ పార్టీ అవసరం లేదన్నారు. పదేళ్ల పాటు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మింగేసిన బకాసురులు బీఆర్ఎస్



నేతలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

# రాగల మూడు రోజుల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు



ఉపరితల ఆవర్తన ప్రభావంతో పశ్చిమ మధ్య ఆనకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల్లో అక్కక్కడ పిడుగులో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో పశ్చిమ మధ్య ఆనకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో ఇది కేంద్రీకృతమైంది. 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్రా, దక్షిణ చత్తీస్‌గఢ్ మీదుగా వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల్లో అక్కక్కడ పిడుగులో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. రాగల 24 గంటల్లో అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారుకాగా, భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. రెండు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# నన్ను అన్యాయంగా లిక్కర్ కేసులో ఇరికించారు.. వారిని వదిలిపెట్టను.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ధ్వజం



తను ఏ తప్పు చేయలేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. లిక్కర్‌ను ద్వేషించే తనను లిక్కర్ కేసులోనే అరెస్టు చేయడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తను ఏ తప్పు చేయలేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. తానెప్పుడూ లిక్కర్ జోలికి పోలేదని తెలిపారు. తాగుడు వల్లే మా నాన్న, తమ్ముడు చనిపోయారు.. అందుకే లిక్కర్‌ను ద్వేషిస్తానని పేర్కొన్నారు. లిక్కర్‌ను ద్వేషించే తనను లిక్కర్ కేసులోనే అరెస్టు చేయడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.విజయవాడలోని ఏసీబీ కోర్టు ముందు శుక్రవారం నాడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఏడో తరగతి చదివేటప్పుడు మా నాన్న తాగుడు వల్ల అమ్మ ఆత్మహత్య చేసుకుంది. అదే తాగుడు వల్ల మా నాన్న చనిపోయారు. తాగుడుతోనే మా తమ్ముడు చనిపోయాడు.. అందుకే నేను లిక్కర్‌ను ద్వేషిస్తా. లిక్కర్ జోలికి వెళ్లను' అని తెలిపారు. లిక్కర్‌ను ద్వేషించే నన్ను అదే లిక్కర్ కేసులో అరెస్టు చేయడం బాధగా ఉందన్నారు.13 ఏళ్లుగా వేద పాఠశాల నడిపిస్తున్నానని.. అందులో 160 మంది పిల్లలు చదువుతున్నారని తెలిపారు. మద్యం వ్యాపారం చేస్తే నైతికంగా హక్కు కోల్పోతామని.. ఇది ధర్మం కూడా కాదని అన్నారు. ప్రతి మనిషి బతకాలంటే వ్యాపారం చేయాలని.. తాను కూడా వ్యాపారం చేసుకుంటున్నానని తెలిపారు. అదే లిక్కర్‌తో సంబంధం ఉన్న పెట్టుబడులు పెట్టి ఉంటే ఆస్తులు అటాచ్‌మెంట్ చేయడం కాదు.. స్వాధీనం చేసుకోండని సవాలు విసిరారు. కానీ లిక్కర్‌తో సంబంధం లేకుండా చేస్తున్న మా వ్యాపారం.. మా కొడుకు మీద పడుతున్నారని మండిపడ్డారు. ఇది న్యాయం కాదని అన్నారు. కేసులో ఇరికించిన వారిని వదిలిపెట్టనని హెచ్చరించారు. పైన దేవుడు ఉన్నాడని.. అన్నీ ఆయనే చూసుకుంటారని వ్యాఖ్యానించారు.

# తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ అవుతుంది : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమాగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాకేంద్రాన్ని సందర్శించారు.తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమాగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాకంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్‌డీ క్యాంపస్ చూస్తుంటే మినీ ఇండియాను చూసినట్టు అనిపించింది. నాకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యానంద్ గారు ఎన్ఎస్‌డీ గురించి తరచుగా చెప్పేవారు. కళలు లేని సమాజంలో హింస ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, కళా రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని ఆయన తెలిపారు. యువ కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి సంస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# వైసీపీ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కన్నుమూత

అనంతపురం జిల్లా రాజకీయాల్లో విషాదం చోటుచేసుకుంది. వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి (70) గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పనులను పర్యవేక్షిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే, భాస్కర్ రెడ్డి తన పొలంలో కూలీలతో పనులు చేయిస్తున్నారు. ఆ సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుండగా అకస్మాత్తుగా ఛాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. ఆయన అర్ధాంగి తోపుదుర్తి కవిత, ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. వైసీపీ ఆవిర్భావం అనంతరం భాస్కర్ రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు.ఆయన మృతదేహాన్ని అనంతపురంలోని రామచంద్రనగర్‌లోని స్వగృహానికి తరలించారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితర నేతలు భాస్కర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీటిపర్యంతమయ్యారు. భాస్కర్ రెడ్డికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణంతో జిల్లా వైసీపీ శ్రేణుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

**వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!**

**బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్**

**విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!**



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

## బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

## బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

## బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

## బెల్లం గోంద్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

## బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

## బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

## బెల్లంంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

# ‘ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది’

**బెస్ట్ రిజల్స్ కోసం ఎప్పుడు తినాలి ?**

**ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!**

**ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?**

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది.మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్పటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



**వాల్ నట్స్ :** ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు.2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

**పిస్తా :** పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు.సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

**బాదం :** బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు.5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

**జీడిపప్పు :** మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

**డేట్స్ (ఖర్జూర) :** ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు.ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.


**బ్రెజిల్ నట్స్ :** ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు.రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

**గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!**

**ఇవి ఎక్కువగా ఉండే పండ్లు**

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరుగుతాయని భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.



మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

**పుచ్చకాయ :** వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయిలు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అరటి:** సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

**పైనాపిల్:** ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.


**మామిడికాయ:** వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష:** ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయిలు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

**చెర్రీలు:** చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయిలు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట





మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు.మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు.మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయిల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

# రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

**పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్**

**కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే**



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఫెయిర్ నెస్ క్రీమలు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్కురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్కురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్టను సంప్రదించాలని సూచించారు.

**హెర్బల్ సప్లిమెంట్లు :** హెర్బల్ సప్లిమెంట్లను పార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్కురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.

**పెయిన్ కిల్లర్స్ :** మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**గ్రీన్ టీ :** ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

**ప్రొటీన్ సప్లిమెంట్లు :** పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుంకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్లాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.




# మెగా పబ్లిక్ ఇష్యూలకు జోష్.. నిబంధనలను సరళతరం చేసిన సెబీ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ

### కనీస పబ్లిక్ ఆఫర్ సైజ్ తగ్గింపు

### పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్ సడలింపు

శుక్రవారం పలు కీలక సంస్కరణల్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే అతి భారీ సంస్థల కోసం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో) నిబంధనలను సరళతరం చేయాలని నిర్ణయించింది. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే నేతృత్వంలో జరిగిన బోర్డు సమావేశంలో పలు ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ శుక్రవారం పలు కీలక సంస్కరణల్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే అతి భారీ సంస్థల కోసం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో) నిబంధనలను సరళతరం చేయాలని నిర్ణయించింది. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే నేతృత్వంలో జరిగిన బోర్డు సమావేశంలో పలు ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ఇవి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) వంటి బడా ఐపీవోలకు కలిసిరానున్నాయి. క్యాపిటల్ మార్కెట్స్ బలోపేతానికి, దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేయడానికి వీలుగా కొత్త మార్గదర్శకాలకూ లైన్‌క్లియరైంది.ఇదీ సంగతి..మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నియమాలను అందుకోవడానికున్న గడువును 10 ఏండ్లదాకా సెబీ పొడిగించింది. ఈ మేరకు బోర్డు సమావేశం అనంతరం పాండే విలేకరులకు తెలియజేశారు. ఇక కొత్త విధివిధానాలు అమలైతే రూ.50,000 కోట్లు-లక్ష కోట్ల రూపాయల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో వచ్చే కంపెనీలకు ప్రస్తుతమున్న 10 శాతం కాకుండా 8 శాతం ఈక్విటీనే అవసరం. అలాగే 25 శాతం మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను మూడేండ్లకు బదులుగా ఐదేండ్లలోపు అందుకునే వెసులుబాటు కలగనున్నది. లక్ష కోట్ల రూపాయలకుపైగామార్కెట్‌క్యాపిటలైజేషన్‌ఉన్నసంస్థల కుతప




క్యాపిటలైజేషన్ ఉంటే 2.5 శాతం వాటా విక్రయిస్తే సరిపోతుంది. వీటికి 25 శాతం మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధన అమలుకు పదేండ్లదాకా గడువిచ్చారు. ఇప్పుడు5ఏండ్లుగానేఉన్నది.దీంతో మొదట చిన్న ఐపీవోలతోనూ బడా సంస్థలు స్టాక్ మార్కెట్లలోకిప్రవేశించేవీలుదొరు కుతున్నది.కాగా,ఐపీవోలోరూ.250 కోట్లకుపైగా కేటాయింపుల కోసం అనుమతి ఉన్న యాంకర్ ఇన్వెస్టర్ల సంఖ్యను పెంచాలని కూడాసెబీ ఈ సందర్భంగా నిర్ణయించింది. ఇదిలా ఉంటే ప్రతినెలా దేశంలోకి వందమందివిదేశీపోర్ట్‌ఫోలియో మదుప రులు స్తున్నట్లుసెబీ తెలిపింది.పెద్ద కంపెనీల కోసం మినిమం పబ్లిక్ ఆఫర్ పరిమాణం తగ్గింపు. కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవడానికి మరింత సమయం.పబ్లిక్ ఇష్యూలో యాంకర్ ఇన్వెస్టర్ల కేటాయింపుల్ని 33 శాతం నుంచి 40 శాతానికి పెంపు. షేర్‌హోల్డర్ అప్రూవల్ రిక్వైర్‌మెంట్స్ కోసం పరిమితుల సడలింపు.సెంట్రల్ బ్యాంకులు, సావరిన్ వెల్త్ ఫండ్స్, రెగ్యులేటెడ్ గ్లోబల్ కంపెనీల వంటి విశ్వసనీయ విదేశీ మదుపరులకు ఇకపై సింగిల్-విండో క్లియరెన్స్‌లు.ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్లలో రిటైల్ స్కీములను ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లుగా నమోదు చేసుకోవచ్చు.సడలించిన నిబంధనలతో అక్రిడిటెడ్ ఇన్వెస్టర్ల కోసం ప్రత్యేకంగా ఓ కొత్త ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ విభాగం.అక్రిడిటెడ్ ఇన్వెస్టర్ల కోసం కనీస పెట్టుబడి పరిమితిని రూ.70 కోట్ల నుంచి రూ.25 కోట్లకు తగ్గింపు.ఈక్విటీగా రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు (రీట్)ల వర్గీకరణ. ఇన్విట్స్ మాత్రం హైబ్రిడ్‌గానే ఉంటాయి.ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల నుంచీ పెట్టుబడులను ప్రోత్సహించేలా మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లకు 1 శాతం ప్రోత్సాహకాలు. మహిళా ఇన్వెస్టర్ల పెట్టుబడులపై అదనపు కమీషన్లు.ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు, రిసెర్చ్ అనలిస్టులు, మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్ల కోసం చేసిన సవరణలకు ఆమోదం. రిజిస్ట్రార్ల కోసం రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ సమీక్ష.ఈక్విటీ క్యాష్ సెగ్మెంట్‌లో క్లోజింగ్ యాక్షన్ సెషన్ పరిచయాన్ని ప్రతిపాదిస్తూ తెచ్చిన కన్సల్టేషన్ పేపర్‌పై పబ్లిక్ కామెంట్స్‌కున్న గడువు ఈ నెల 19దాకా పొడిగింపు

# పెరిగిన ధరల సూచీ.. ఆగస్టులో 2.07 శాతం



గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన ధరల సూచీ మళ్లీ విజృంభించింది. కూరగాయలు, మాంసం, చేపలు, కోడిగుడ్ల ధరలు భగ్గుమనడంతో గత నెలకుగాను రిటైల్ ధరల సూచీ రెండు శాతానికి పైకి ఎగబాకింది. జూలై నెలలో 1.61 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణ సూచీ ఆ మరుసటి నెల ఆగస్టులో 2.07 శాతానికి ఎగబాకినట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెరిగిన ధరల సూచీ.. చేపలున్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన ధరల సూచీ మళ్లీ విజృంభించింది. కూరగాయలు, మాంసం, చేపలు, కోడిగుడ్ల ధరలు భగ్గుమనడంతో గత నెలకుగాను రిటైల్ ధరల సూచీ రెండు శాతానికి పైకి ఎగబాకింది. జూలై నెలలో 1.61 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణ సూచీ ఆ మరుసటి నెల ఆగస్టులో 2.07 శాతానికి ఎగబాకినట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన తొమ్మిది నెలలుగా తగ్గుతూ వచ్చిన ధరల సూచీ మళ్లీ పుంజుకుంటున్నదని తెలిపింది. నవంబర్ 2024 నుంచి తగ్గుతూ వచ్చిన విషయం తెలిసిందే. అలాగే క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 3.65 శాతంతో పోలిస్తే మాత్రం భారీగా తగ్గింది. గత నెలలో ఆహార ద్రవ్యోల్బణ సూచీ మైనస్ 0.69 శాతంగా నమోదైందని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది.కూరగాయలు, మాంసం, చేపలు, నూనెలు, కొవ్వు పదార్థాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, గుడ్లు వంటి ఆహార పదార్థాల ధరలు భగ్గుమనడంతో ధరల సూచీ పెరిగిందని వెల్లడించింది. అయినప్పటికీ రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 4 శాతం కంటే తక్కువస్థాయిలోనే నమోదైంది. గ్రామీణ ప్రాంత ద్రవ్యోల్బణ సూచీ 1.18 శాతం నుంచి 1.69 శాతానికి చేరుకున్నట్టు తెలిపింది. ఆహార, బెవరేజెస్ విభాగ ఉత్పత్తుల ధరలు పెరగడం వల్లనే గత నెల ధరల సూచీ పెరిగిందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ తెలిపారు. ఖరీఫ్‌లో పంట విస్తీర్ణం భారీగా పెరిగినప్పటికీ వర్షాలు భారీగా కురియడం, దేశవ్యాప్తంగా వచ్చిన తుఫాన్‌తో పంటలు భారీగా నష్టపోయాయని, దీంతో వీటి ధరలు భారీగా పెరిగాయన్నారు


# మరోసారి బ్యాంకుల విలీనం?

మరోసారి కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీనానికి తెరలేపుతున్నదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. 'వికసిత్ భారత్ 2047' విజన్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద బ్యాంకుల్లో మరిన్ని దేశీయ బ్యాంకులకు చోటు కల్పించే లక్ష్యంతో మరో కీలక అడుగువేయబోతున్నది. మరోసారి కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీనానికి తెరలేపుతున్నదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. 'వికసిత్ భారత్ 2047' విజన్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద బ్యాంకుల్లో మరిన్ని దేశీయ బ్యాంకులకు చోటు కల్పించే లక్ష్యంతో మరో కీలక అడుగువేయబోతున్నది. ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతో శుక్రవారం సమీక్షను నిర్వహించింది. అంతర్జాతీయంగా ఉన్న టాప్-20 బ్యాంకుల్లో రెండు దేశీయ బ్యాంకులకు చోటు కల్పించాలనే ఉద్దేశంతో జరిగిన ఈ సమావేశంలో మరిన్ని బ్యాంకుల విలీనం చేసే అవకాశాలపై చర్చించినట్టు తెలుస్తున్నది. ఆర్థిక సేవల విభాగం ఏర్పాటు చేసిన పీఎస్‌బీ మంథన్ 2025 తొలి రోజు సమావేశంలో దీనిపై ప్రధానంగా చర్చించినట్టు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.ప్రస్తుతం ఆస్తుల పరంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకుల్లో టాప్-100లో కేవలం రెండు బ్యాంకులకు మాత్రమే చోటు దక్కించుకున్నాయి. వీటిలో దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) 43వ స్థానంలోనూ, ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 73వ స్థానంలో కొనసాగుతున్నది. కీలక విషయాలపై ప్రధానంగా చర్చించడం జరిగిందని, కనీసంగా రెండు బ్యాంకులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశానికి ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు, ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి, పీఎన్‌బీ సీఈవో అశోక్ చంద్ర, ప్రధాన ఆర్థిక




సలహాదారు వీ అనంత నాగేశ్వరన్, ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్, డీఎఫ్ఎస్ మాజీ కార్యదర్శి, ఐఆర్‌డీఏఐ మాజీ చైర్మన్ దేబాశిష్ పాండే తదితరులు హాజరయ్యారు.

# రోజుకు 10 లక్షలదాకా.. యూపీఐ లావాదేవీల పరిమితి పెంపు




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగదారులకు మరింత ఉత్సాహాన్నిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ).. ఆయా లావాదేవీలకున్న పరిమితుల్ని పెంచింది. ఈ నెల 15 నుంచి పర్సన్-టు-మర్చంట్ (వ్యక్తులు-వ్యాపారుల మధ్య) చెల్లింపులు ఇంకా పెద్ద మొత్తాల్లో చేసుకోవచ్చని తాజాగా పేర్కొన్నది. ఇక పర్సన్- టు-మర్చంట్ పేమెంట్స్‌కు ఊతం15 నుంచి మార్పుల యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగదారులకు మరింత ఉత్సాహాన్నిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ).. ఆయా లావాదేవీలకున్న పరిమితుల్ని పెంచింది. ఈ నెల 15 నుంచి పర్సన్-టు-మర్చంట్ (వ్యక్తులు-వ్యాపారుల మధ్య) చెల్లింపులు ఇంకా పెద్ద మొత్తాల్లో చేసుకోవచ్చని తాజాగా పేర్కొన్నది. దీంతో ఆయా రంగాల్లో డిజిటల్ పేమెంట్స్ ఊపందుకునే వీలున్నది. మరోవైపు చెక్కులు లేదా బ్యాంక్ శాఖల ద్వారా జరిగే లావాదేవీలు తగ్గిపోనున్నాయి. కాగా, పర్సన్-టు-పర్సన్ (వ్యక్తులు-వ్యక్తుల మధ్య) లావాదేవీకున్న పరిమితి మాత్రం రోజుకు లక్ష రూపాయలుగానే ఉన్నది. ఇందులో ఎలాంటి మార్పు లేదు. ఇక ఎన్‌పీసీఐ తాజా వివరాల ప్రకారం..క్యాపిటల్ మార్కెట్ పెట్టుబడులు, బీమా చెల్లింపులకు సంబంధించి ఒక్కో లావాదేవీకున్న పరిమితి రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెరిగింది. రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షలదాకా లావాదేవీలు జరుపుకోవచ్చు.ప్రభుత్వ ఈ-చెల్లింపులకు సంబంధించి ఒకేసారి రూ.5 లక్షలదాకా లావాదేవీని జరుపుకోవచ్చు. ప్రస్తుతం ఇది లక్ష రూపాయలుగానే ఉన్నది.ట్రావెల్స్‌కు సంబంధించి ఒకేసారి రూ.5 లక్షలదాకా లావాదేవీ చేసుకోవచ్చు. ఇప్పుడున్న పరిమితి లక్ష రూపాయలే. అయితే రోజుకు రూ.10 లక్షలదాకా లావాదేవీలు జరుపుకోవచ్చు.క్రెడిట్ కార్డుల బిల్లు చెల్లింపులు ఒకేసారి రూ.5 లక్షలదాకా చేసుకోవచ్చు. కానీ రోజుకు రూ.6 లక్షలు దాటరాదు.రుణం, ఈఎంఐ కలెక్షన్ల కోసం వినియోగదారులు ఒకేసారి రూ.5 లక్షలదాకా లావాదేవీ జరుపుకోవచ్చు. రోజువారీ పరిమితి రూ.10 లక్షలు.యూపీఐ ద్వారా నగల కొనుగోళ్లకున్న లావాదేవీ పరిమితి లక్ష రూపాయల నుంచి రూ.2 లక్షలకు పెరిగింది. రోజుకు రూ.6 లక్షలదాకా లావాదేవీలు చేసుకోవచ్చు.డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ద్వారా టర్మ్ డిపాజిట్ల వంటి బ్యాంకింగ్ సేవలకున్న లావాదేవీల పరిమితి రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెరిగింది.

## ఆగని రూపాయి పతనం.. ఆల్‌టైమ్ కనిష్టానికి..!



రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడి కారణంగానే రూపాయి విలువ పడిపోతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడి కారణంగానే రూపాయి విలువ పడిపోతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆగస్టు నుంచి భారత్‌పై అమెరికా సుంకాలు విధించడంతో భారత్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని ప్రభావితం చేస్తున్నాయని రూపాయి పతనం చూపుతోందని.. ఆసియా దేశాలలో రూపాయి బలహీన స్థితిలో ఉండడానికి ఇదే కారణమని చెబుతున్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి నికరంగా 11.7 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు.గత శుక్రవారం రూపాయి 88.36 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. యూఎస్ భారీ సుంకాలు భారతదేశ వృద్ధి, వాణిజ్యాన్ని దెబ్బతీశాయి. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింది. ఈ క్రమంలోనే భారత్, యూఎస్ మధ్య వాణిజ్య అడ్డంకులు తొలగించేందుకు నిరంతరం చర్చలను పరిశీలిస్తున్నాయి. రూపాయి పతనం వేగాన్ని తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకుంటోంది. సెంట్రల్ బ్యాంక్ మార్కెట్లో చురుగ్గానే వ్యవహరిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అస్థిరతను తగ్గించడానికి, ప్రధాన హెచ్చుతగ్గులను నివారించేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయిస్తోందని భావిస్తున్నారు. ఈ జోక్యం ఏదైనా నిర్దిష్ట స్థాయిని నిర్వహించడం కాదని.. క్షీణతను స్థిరంగా ఉంచడం ద్వారా కంపెనీలు, పెట్టుబడిదారుల ఆందోళనను తగ్గించడమని బ్యాంకర్లు పేర్కొంటున్నారు.

# విన్‌ఫాస్ట్ ఈవీ షోరూం




వియత్నాంనకు చెందిన విన్‌గ్రూపు అనుబంధ సంస్థయైన విన్‌ఫాస్ట్ ఇండియా.. తాజా గా హైదరాబాద్‌లో ఈవీ షోరూం ను ప్రారంభించింది. ఈ షోరూంలో కంపెనీకి చెందిన ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కాట్లర్లైన వీఎఫ్6, వీఎఫ్7 మాడళ్లను ప్రదర్శించింది. హైదరాబాద్, సెప్టెంబర్ 12 : వియత్నాంనకు చెందిన విన్‌గ్రూపు అనుబంధ సంస్థయైన విన్‌ఫాస్ట్ ఇండియా.. తాజా గా హైదరాబాద్‌లో ఈవీ షోరూం ను ప్రారంభించింది. ఈ షోరూంలో కంపెనీకి చెందిన ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కాట్లర్లైన వీఎఫ్6, వీఎఫ్7 మాడళ్లను ప్రదర్శించింది.వీటిలో వీఎఫ్6 ప్రారంభ ధర రూ.16.49 లక్షలు కాగా, వీఎఫ్7 మాడల్ ధర రూ.20.80 లక్షలు. ఈ ధరలు హైదరాబాద్ షోరూంనకు సంబంధించినవి

# భెల్‌కు రైల్వే ఆర్డర్ ప్రభుత్వరంగ విద్యుత్




పరికరాల తయారీ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్(భెల్) మరో ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. దక్షిణ మధ్య రైల్వే నుంచి రూ.22.87 కోట్ల విలువైన కవాచి పరికరాల సరఫరా, ఇన్‌స్టాల్ చేసే ఆర్డర్ పొందింది. న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : ప్రభుత్వరంగ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్(భెల్) మరో ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. దక్షిణ మధ్య రైల్వే నుంచి రూ.22.87 కోట్ల విలువైన కవాచి పరికరాల సరఫరా, ఇన్‌స్టాల్ చేసే ఆర్డర్ పొందింది. దీంతో ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నది.ఒదుకు సంబంధించి ఈ నెల 11న లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను పొందినట్టు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లోభాగంగా డిజైనింగ్, డెవలప్‌మెంట్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, ట్రయల్, కమిషనింగ్ చేయాల్సివుంటుందని పేర్కొంది.

# ఆగని పసిడి పరుగు



బంగారం పరుగు ఇప్పట్లో ఆగేటట్టు కనిపించడం లేదు. వరుసగా 4 రోజులుగా పెరుగుతున్న పుత్తడి విలువ మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,13,800 పలికింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.700 అధికమై రూ.1,13,800కి చేరుకున్నది. బంగారం పరుగు ఇప్పట్లో ఆగేటట్టు కనిపించడం లేదు. వరుసగా 4 రోజులుగా పెరుగుతున్న పుత్తడి విలువ మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,13,800 పలికింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.700 అధికమై రూ.1,13,800కి చేరుకున్నది.దీంతో ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధర రూ.34,850 లేదా 44.14 శాతం ఎగబాకినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.1,13, 300కి చేరుకున్నది. వరుసగా రెండు రోజులుగా తగ్గుతూ వచ్చిన కిలో వెండి రూ.4 వేలు ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1.32 లక్షలు పలికింది.

# వాహన రంగానికి జోష్.. సియామ్ వర్గాలు వెల్లడి



కేంద్ర ప్రభు త్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారుకేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు. వాహన ధరలు భారీగా తగ్గనుండటంతో అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుత పండుగ సీజన్ అమ్మకాలు రెండంకెల వృద్ధి సాధించనున్నదని ఆశిస్తున్నట్టు సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు.జీఎస్టీ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆటోమొబైల్ సంస్థలు ఇప్పటికే తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి కూడా. అలాగే ఎగుమతులు కూడా 14 శాతం ఎగబాకి 7.7 లక్షల యూనిట్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కార్లతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు తిరిగి పుంజుకునేదశకు చేరుకున్నాయని, ప్రస్తుతం సింగిల్ డిజిట్‌లో వృద్ధి నమోదుకాగా, వచ్చే నెల నుంచి రెండంకెల స్థాయిలో ఉంటుందని ఆయన అంచనావేస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం -14- 09- 2025

# హార్రర్ ఫ్రాంచైజీ కాంచన 4 వచ్చేస్తుంది.. రాఘవా లారెన్స్ టీం క్రేజీ న్యూస్..!




కోలీవుడ్ నుంచి వచ్చి తెలుగులో కూడా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న హార్రర్ ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది కాంచన. రాఘవా లారెన్స్ స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్స్‌లో నటించిన ఈ ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా తెలుగు, తమిళ ప్రేక్షకులకు ఓ వైపు వినోదం అందిస్తూనే.. మరోవైపు గూస్ బంప్స్ తెప్పించేందుకు కాంచన 4 కూడా వచ్చేస్తుంది. కోలీవుడ్ సర్కిల్ కథనం ప్రకారం కాంచన 4 చిత్రీకరణ సగభాగం పూర్తయింది. రాఘవా లారెన్స్ టీం వీలైనంత త్వరగా కాంచన 4 ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రానికి రాఘవా లారెన్స్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు. కాంచన 4లో బాలీవుడ్ భామ నోరా ఫతేహి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది నోరా ఫతేహి. పూజా హెగ్డే, రష్మిక మందన్నా కూడా కాంచన 4లో టీంతో జాయిన్ కాబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా కాంచన 3 మిక్స్ రివ్యూస్ వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. కాంచన 3 తెలుగులో నాని నటించిన జెర్సీ చిత్రానికి బాక్సాఫీస్ వదదగట్టి పోటీనివ్వడమే కాదు సుమారు 100 కోట్ల వరకు వసూల్లు రాబట్టింది. మరి కాంచన 4 ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఒకటి, రెండు కాదు 8 మూవీస్.. వాటిలో పాన్ ఇండియావి



ఇప్పుడంతా పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తోంది. హీరోలతో పాటు హీరోయిన్లు కూడా చాలా తక్కువగానే సినిమాలు చేస్తున్నారు. ఉన్నంతలో రష్మిక పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అయితే ఈమె కంటే బిజీగా ఉన్న మరో బ్యూటీ ఉంది. ఆమెనే మలయాళ బ్యూటీ సంయుక్త. దాదాపు ఏడాదిన్నరగా ఈమె నుంచి కొత్త మూవీ అప్డేట్ అనేదే లేదు. అలాంటిది ఇప్పుడు ఈమె చేతిలో ఏకంగా 8 మూవీస్ ఉండటం విశేషం. ఇంతకీ అవేంటి? వాటి సంగతేంటి? 2016 నుంచి మలయాళంలో సినిమాలు చేస్తున్న సంయుక్త.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్‌లోకి వచ్చింది. దీని తర్వాత బింబిసార, సర్, విరూపాక్ష.. ఇలా వరస హిట్స్ అందుకుని గోల్డెన్ లెగ్ అనిపించుకుంది. అయితే 2023లో ఈమె హీరోయిన్‌గా చేసిన 'డెవిల్' ఫ్లాప్ అయింది. గతేడాది ఓ తెలుగు మూవీలో అతిథి పాత్రలో కనిపించింది. అప్పటినుంచి ఈమె నుంచి రిలీజులు ఏం లేవు. తీరా ఇప్పుడు చూస్తే ఎనిమిది చిత్రాలు లైన్‌లో ఉన్నాయి. సంయుక్త చేస్తున్న వాటిలో బాలకృష్ణ 'అఖండ 2', పూరీ-విజయ్ సేతుపతి సినిమా, శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారీ', బెల్లంకొండ శ్రీనివాస్ 'హైందవ', నిఖిల్ 'స్వయంభు', లారెన్స్ 'బెంజ్', మహారాణి అనే హిందీ చిత్రం, తెలుగులో ఓ ఫిమేల్ సెంట్రిక్ చిత్రం ఈమె చేతిలో ప్రస్తుతం ఉన్నాయి. వీటిలో 'అఖండ 2'.. ఈ ఏడాది డిసెంబరులో రిలీజ్ కానుంది. మిగిలినవన్నీ కూడా దాదాపు వచ్చే ఏడాది, ఆపై ఏడాది థియేటర్లలోకి రానున్నాయి. సంయుక్త ప్రస్తుతం చేస్తున్న వాటిలో పూరీ-విజయ్ సేతుపతి, అఖండ 2, స్వయంభు.. పాన్ ఇండియా టార్గెట్‌గా తీస్తున్న మిగిలినవన్నీ కూడా ఆయా భాషల్లో తీస్తున్నారు. మరి వీటి వల్ల సంయుక్త కెరీర్ మళ్లీ గాడిన పడుతుందా? హీరోయిన్?గా నిలదొక్కుకుంటుందా అనేది చూడాలి?

# జాతకం మార్చేసిన 200 కోట్ల సినిమా



ఇండస్ట్రీలో అంతే. ఒకే ఒక్క సినిమా రాత్రికి రాత్రి జాతకాలను మార్చేస్తుంది. చిరంజీవికి ఖైదీ, నాగార్జునకు శివ అలా నిలిచిపోయినవే. కాకపోతే హీరోయిన్లకు ఇలాంటి బ్రేక్స్ దొరకడం కష్టం. విజయశాంతికి కర్తవ్యం లాగా ప్రతి ఒక్కరికి అవి సాధ్యం కావు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ సుడి బాగుంది. ఇటీవలే విడుదలైన కొత్త లోక చాప్టర్ 1తో ఏకంగా 200 కోట్ల క్లబ్బులో అడుగు పెట్టడంతో తన స్టార్ డమ్ అమాంతం పెరిగిపోయింది. లోకకు సంబంధించి లీడ్ రోల్ తనదే కావడంతో హీరో నస్లీన్ ఎక్కువసేపు కనిపించినా కూడా ఆమె స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేకపోయాడు. అలా కళ్యాణికి దశ తిరుగుతోందన్న మాట.

తొమ్మిది సంవత్సరాల క్రితం వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ సరైన బ్రేక్ కోసం చాలానే ఎదురు చూసింది. తెలుగులో డెబ్యూ చేసిన హలో పోయినా చిత్రలహరి మంచి హిట్ గానే నిలిచింది. కానీ రణరంగం డిజాస్టర్ కావడంతో మళ్ళీ ఈ వైపుకు రాలేదు. మలయాళం, తమిళం మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఇప్పటిదాకా ఈ అమ్మాయికి పెర్ఫార్మన్స్ పరంగా గొప్ప మార్కులు పడేవి కాదు. హృదయం, తాలుమాల నుంచి తనలో నటిని బయటికి తీసుకురావడం మొదలుపెట్టింది. లోకలోనూ కథ డిమాండ్ మేరకు సీరియస్ ఎక్స్ ప్రెషన్లు ఎక్కువ పెట్టింది కానీ యాక్టింగ్ పరంగా మెరుగయ్యిందనేది వాస్తవం. కూతురు సక్సెస్ పట్ల తండ్రి ప్రియదర్శన్ చాలా సంతోషంగా ఉన్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడిగా ఒకప్పుడు ఎన్నో సూపర్ హిట్స్ ఇచ్చిన ఈయన ఇప్పుడు కూడా డైరెక్షన్ చేస్తూనే ఉన్నారు. 90 దశకంలో నాగార్జున నిర్ణయం, బాలకృష్ణ గాండీవం తీశారు కానీ ఆ రెండూ ఆశించిన అంచనాలు అందుకోలేకపోయాయి. తర్వాత మళ్ళీ ఇటువైపు రాలేదు.



# మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి..

బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి'. ఇందులో యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్, అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. రొమాంటిక్ కామెడీ చిత్రంగా రాబోతుండగా.. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్, మెంటర్ డిసిపుల్ ఫిల్మ్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుసుకుంటున్న ఈ మూవీ అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తోంది. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు సమాచారం. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి' ట్రైలర్ సెప్టెంబర్ 15న రాబోతున్నట్లు టాక్. ఇక ఈ పోస్ట్‌కు "నిరీక్షణ ముగిసింది. ప్రేమ, రంగుల అతిపెద్ద వేడుక సిద్ధంగా ఉంది. మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# ఆయనతో నా ప్రయాణం అందంగా ఉంటుంది..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది రాజా సాబ్'. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. షూటింగ్ కంప్లీట్ కాకపోవడం వల్ల విడుదల వాయిదా పడింది. దీంతో ఈ సినిమా డిసెంబర్ 5న రాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ మూవీకి సంబంధించిన అప్డేట్స్ కోసం డార్లింగ్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా వెయిట్ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక మోహన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "ప్రభాస్ చాలా అద్భుతమైన వ్యక్తి. ఆయన వయసులో నాకంటే పెద్దవాడు. కానీ ప్రభాస్‌ను చూసినప్పుడు అలా అనిపించదు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మధురంగా అనిపించింది. 'ది రాజాసాబ్'లో మా ప్రయాణం చాలా అందంగా ఉంటుంది. నిజానికి మేము సినిమాను పూర్తి చేశాము. ప్రస్తుతం కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉంది. మీ అందరినీ అలరించేందుకు మా సినిమా సిద్ధంగా ఉంది" అని చెప్పుకొచ్చింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332